# కాంగ్రెస్ వస్తే అవినీతి రాజ్యమే

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



రోడ్‌షోలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 21: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో అవినీతి రాజ్యమేలుతందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం బీజేపీ చేపట్టిన విజయ్ సంకల్ప యాత్ర కొత్తకోట పట్టణానికి చేరుకోగా రోడ్ షోలో ఆయన మాట్లాడారు. 500ఏండ్లు రాముడి గుడి కట్టకపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయే నని, ఏనాడూ పేదల సంక్షేమం కోసం ఆపార్టీ పాటు పడలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని ఆమోదం తెలిపారని, మోదీ మాట ఇచ్చారంటే కట్టుబడి ఉంటారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్‌నాథ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కొండ ప్రశాంత్, నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సాయిరాం, రామ్మోహన్‌రెడ్డి, భరత్‌భూషణ్, నవీన్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహ, అంజి, హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- ముండ్లదిన్నె పాఠశాల తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

రాజోలి, ఫిబ్రవరి 21 : విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని ముండ్లదిన్నె ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 21 : సిలిండర్ పేలి గుడిసె దగ్ధమైన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలోని 5వ వార్డులో నివాసం ఉంటున్న గట్టుయాదవ్ గుడిసెలో సిలిండర్ పేలి పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని బుధ వారం ఎమ్మెల్యే పరామర్శించి రూ. 50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా ఇల్లు మంజూరు చేయించడంతో పాటు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పామాపురం గ్రామంలో గంగిరెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీను, కృష్ణారెడ్డి, బోయేజ్, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు

అయిజ, ఫిబ్రవరి 21 : పట్టణ సమీపంలోని కట్టకింద తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈనెల 26 వరకు కొనసాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి అభిషేకం, పందిరి పూజ, సత్యనారాయణస్వామి వ్రతం, చిన్న రథోత్స వం, ఊయల సేవ, శుక్రవారం ఉదయం స్వామివారికి అభిషేకం, సాయంత్రం 6 గంటలకు హోమం, రాత్రి 9:15కి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, 24న హోమం, శ్రీవారి రథోత్సవం, 25న ఉట్ల కార్యక్రమం, 26న సాయంత్రం 5:45 గంటలకు చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పాఠశాలను పరిశీలించిన ఎన్‌ఆర్‌ఐ బృందం

వడ్డేపల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని తనగల ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఎన్‌ఆర్‌ఐ పాలమూరు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు సంగారెడ్డి, రవి తదితరులు ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రెమిడియల్ తరగతులు, పాఠశాలల మౌళిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ సందర్భంగా ఎంవీ ఫౌండేషన్ మండల నిర్వహకుడు హనిమిరెడ్డి కొంకల, జూలేకల్, శాంతినగర్, తనగల, పైపాడు గ్రామాల్లో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నామని వారికి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్, మాజీ సర్పంచ్ వాణీ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# వైభవంగా చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాలు

- శేషవాహనంపై ఊరేగిన స్వామివారు
- నేడు కల్యాణోత్సవం

గద్వాలటౌన్, ఫిబ్రవరి 21 : గద్వాల కోటలో వెలిసిన భూలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం ఉదయం 8గంటలకు మూల విరాట్‌కు నిత్య విశేష ఫల పంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణ చేశారు. అలాగే సాయంత్రం పుణ్యాహవాచనం, దేవతాహ్వానం, దీక్ష వస్త్రం, కలశ స్థాపనం, గోపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలను ఆలయ పురోహితులు నరహరిజోషి శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి 9గంటలకు స్వామివారిని శేషవాహనంపై ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం మహా మంగళహారతి స్వామి వారికి సమర్పించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పూజలను ఆలయ విచారణ కర్త ప్రభాకర్ దంపతులు నిర్వహించారు. అలాగే ప్రారంభోత్సవాలకు మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు.



ఆలయం ప్రాంగణంలో స్వామివారిని శేషవాహనంపై ఊరేగిస్తున్న భక్తులు

**నేడు కల్యాణోత్సవం**

ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 7గంటలకు భూలక్ష్మీ సమేతా చెన్నకేశవస్వామి వారికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. ఉత్సవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# జీవిత లక్ష్యాన్ని సాధించాలి

- గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 21 : విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ఆదిశగా పయనించాలని ఎస్పీ రితి రాజ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్పీ రితిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని, ఈ ప్రయత్నంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా అధిగమిస్తూ విజయాన్ని సాధించాలని సూచించారు. సమాజంలో పిల్లలు అత్యున్నత స్థానంలో ఉండాలనే కోరిక తల్లిదండ్రులకు ఉంటుందని, దాన్ని నేరవేర్చేందుకు విద్యార్థులు కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు వీరన్న, పవన్‌కుమార్, శేఖర్, గీతా, అనూష, గోపి, నర్సింహులు, వెంకటేశ్, కృష్ణ, పరమేశ్ ఉన్నారు.

## అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్వర్లు

గద్వాల, ఫిబ్రవరి 21: జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అదనపు కలెక్టర్ల బదిలీలో భాగంగా ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన కలెక్టర్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందజేశారు.

## ఏఆర్ ఏఎస్పీగా వీరారెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 21 : వనపర్తి జిల్లా నూతన ఏఆర్ అదనపు ఎస్పీగా(సాయుధ రిజర్వుడ్ పోలీస్ అధికారి) వీరారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎస్పీ రక్షితా కృష్ణమూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా సాయుధ రిజర్వ్ పోలీస్ అధికారిగా హైదరాబాద్ ఇంటలిజెన్స్ నుంచి వనపర్తి అదనపు ఏఆర్ అధికారిగా విధుల్లో చేరారు. వనపర్తి జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తానని ఆయన చెప్పారు.

## వదంతులు నమ్మొద్దు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 23 : జిల్లా కేంద్రంలో చిన్న పిల్లలను ఎత్తుకెళ్లడానికి ఓ మహిళా ముఠా సంచరిస్తుందన్న వదంతులను నమొద్దని పట్టణ ఎస్సై జయన్న ప్రజలకు బుధవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వనపర్తిలో చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి తరలించుకుపోవడానికి కొంత మంది మహిళలు సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాలో వీడియోలు, వాయిస్ మెస్సేజ్‌లు పెట్టి తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని, గాంధీ చౌరస్తాలో ఓ మహిళ చిన్న పిల్లలను ఎత్తుకుపోతున్నట్లు ఆమెను పట్టుకొని సోషల్ మీడియా వైరల్ చేశారన్నారు. నిజానికి ఆ మహిళ పెబ్బేరు మండలం చెనిమిల్ల గ్రామానికి చెందిందని, జీవనోపాధి కోసం బొంత సంచులు కుట్టే మహిళ అని, చిన్న పిల్లలు పట్టుకునే ముఠా అని ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, అనవసర విషయాలు వైరల్ చేయవద్దని, ఒకటి, రెండు మార్లు పరిశీలించుకున్నాకనే పోస్టు చేయాలని, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 21 : భౌతికశాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ పద్ధతిలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా నుంచి మొత్తం 32 మంది విద్యార్థులు పాల్గొనగా మొదటి స్థానంలో పెబ్బేరు మోడల్ స్కూల్‌కు చెందిన జానకీరాం, తిప్పడంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ చెందిన నిఖిల్ కుమార్ ద్వితీయ బహుమతి, తృతీయస్థానంలో వీపనగండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన గౌతమ్ నిలిచారని వీరిని రాష్ట్రస్థాయిలో జరిగే భౌతికశాస్త్ర పోటీలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. విద్యార్థులను ఏఎంవో మహానంది, జీహెచ్‌ఎం తారాబాయ్, ఫిజికల్‌సైన్స్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు, మధుసూదన్‌రావు, బయోసైన్స్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జునుడు, మల్లేశ్,జిల్లా కార్యకర్గ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, రవీందర్ గౌడ్, నరేశ్‌కుమార్, రాజశేఖర్, శ్రీనివాసులు, మోహన్, జగదీశ్, ప్రేమలత తదితరులు అభినందించారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఆత్మకూరు, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తిప్డంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన నిఖిల్ జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో రాణించి జిల్లాలో రెండోస్థానంలో నిలవడంపై హెచ్‌ఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువైద్య సేవలపై తనిఖీ

వనపర్తి, ఫిబ్రవరి 21 : గ్రామాల్లో పశువుల సంరక్షణకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని బుధవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో అధికారులు తనిఖీ చేశారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మూగజీవాలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని 1962 వాహనాన్ని జిల్లా కో ఆర్డినేటర్ ఉదయ్ పశువైద్య సేవలు, వాహనంలోని సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ ద్వారా అందుతున్న సేవలను, వాహన నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

# పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 21 : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారుల ఎత్తుకు తగ్గ బరువు లేని వారి పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని సమీపంలోని పీహెచ్‌సీలో పరీక్షలు చేయించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. కలెక్టరేట్‌లో డీడబ్ల్యూవో, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు, బాలింతలతో ఒక గ్రూప్ క్రియేట్ చేసి ప్రతి నెలా వారికి పోషకాహారంపై సమావేశాలు నిర్వహించాలన్నారు. గర్భిణులు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, ఎలాంటి వ్యాయామం చేయాలనే అంశాలపై బుక్‌లెట్ తయారు చేసి పంపిణీ చేయాలని సూచించారు. అంగన్‌వాడీలు ప్రతి 10 రోజులకు ఒకసారి గర్భిణులకు ఫోన్‌చేసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీ లో మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొనిరావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంగన్‌వాడీల్లో తాగునీటి, ఇతర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందులో రాజీ పడే పరిస్థితి ఉండొద్దన్నారు. బియ్యం పంపణీకి సంబంధించి ఆలస్యం అవుతుందని సూపర్‌వైజర్లు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా దానిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారులకు సూచించారు.





మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, డీఎస్‌వో శ్రీనాథ్, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

**శిక్షణ ఇవ్వాలి**

వనపర్తి, ఫిబ్రవరి 21 : ఎన్నికల విధులు నిర్వహించే అన్ని విభాగాల సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఎన్నికల విధుల శిక్షణపై సమీక్ష నిర్వహించారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో విధుల్లో పాల్గొనే అన్ని విభాగాల సిబ్బందికి శిక్షణా తరగతులు పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి పుట్టిన తేదీ కరెక్షన్, డూప్లికేట్ ఎపిక్ నెంబర్ వంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి , తాసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# లోపాలున్న ఈవీఎంలు హైదరాబాద్‌కు తరలింపు

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్



ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 21: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొదటి స్థాయి తనిఖీలో లోపాలున్న ఈవీఎంలను హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌కు తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా పీజేపీ సముదాయంలోని ఈవీఎంల గోదాంను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి స్థాయి తనిఖీలో లోపాలున్న 34 బ్యాలెట్ యూనిట్లు, 2కంట్రోల్‌యూనిట్లు, 5వీవీ ప్యాట్లతో పాటు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాన్ ఫంక్షనల్(బీ కేటగిరి)కి చెందిన 18 వీవీ ప్యాట్స్ యంత్రాలను ఈసీఐఎల్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నరేశ్, వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**విద్యార్థినికి అభినందన**

బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నాలుగో కాన్వకేషన్‌లో 94శాతం పర్సెంటేజీ సాధించడంతో పాటు గ్రూప్–4లో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన జిల్లా కేంద్రంలోని శ్రీసత్యసాయి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని రుక్సానబేగంను కలెక్టర్ సంతోష్ బుధవారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినీలాబాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపకులు జ్యోతి, సునీత, శారద తదితరులు ఉన్నారు.

# పీఎం కిసాన్ సమ్మాన్‌కు ఆధార్ లింక్ తప్పనిసరి

- ఏడీఏ సక్రియానాయక్

మానవపాడు, ఫిబ్రవరి 21: పీఎం కిసాన్ పథకానికి ఆధార్ లింక్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏడీఏ సక్రియా నాయక్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఏవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టాఫీసులో ఖాతా తీసుకున్న రైతులకు ఏటీఎం కార్డులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కోసం ఈకేవైసీతో పాటు ఆధార్ లింక్ తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. రైతులు పోస్టాఫీసులో ఖాతా తెరుచుకుంటే ఇబ్బందులండవన్నారు. వివరాలకు స్థానిక ఏవో కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో సుబ్బారెడ్డి, ఏఈవో మణిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ-కేవైసీ చేసుకోవాలి**

పాన్‌గల్, ఫిబ్రవరి 21: రైతులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏవో సాజిద్ రహెమాన్ కోరారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా బుధవారం ఆయన మండలకేంద్రంలో ఈ–కేవైసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ–కేవైసీ చేయకపోతే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి అనర్హులుగా గుర్తిస్తారని, అర్హత కలిగిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాలని సూచించారు. బ్యాంక్ ఖాతాలకు ఆధార్ సీడింగ్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు నరేశ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాలు

మల్దకల్, ఫిబ్రవరి 21 : మండలకేంద్రంలో స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో రజక కులస్తుల ఆరాధ్య దైవం మడివాల మాచిదేవ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా బుధవారం సకల దేవతల దోషనివారణ హోమం, ధాన్యాధి వాసం, శయ్యాదివాసం, మంగళహారతి కార్యక్రమాలు అర్చకులు రమేశా చారి, ప్రసన్నా చారి, మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి, అర్చకులు వెంకోబరావు, శ్రీధర్ రావు, చంద్రశేఖర్ రావు, రజకుల గ్రామ సంఘం సభ్యులు చాకలి నర్సింహులు, చాకలి మల్లేశ్, రంగన్న, హనుమంతు, శ్రీనివాసులు, కృష్ణ, ఉరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా రాములోరి కల్యాణం**

ఇటిక్యాల, ఫిబ్రవరి 21: మండలంలోని బీచుపల్లి క్షేత్రములోని కోదండరామాలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భువనచంద్ర, దత్తు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవాని కి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

పెద్దమందడి, ఫిబ్రవరి 21 : ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని లక్ష్యానికి అనుగుణంగా ఉన్నతంగా రాణించాలని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో జిల్లా బాలుర పరిరక్షణ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 112, 100, 181 అత్యవసర సేవల టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నదని వాటిని వినియోగించుకొని జీవితంలో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు ఆడ పిల్లలపై వివక్షత చూపించకూడదని సమాజంలో వారు కూడా ఒక భాగమని అన్నారు. వారు అనుకుంటే సాధించనిది ఏమీ లేదని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపినాథ్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్‌రెడ్డి, చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ రవిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వడ్డేపల్లి, ఫిబ్రవరి 21 : శాంతినగర్, మానపాడు సెక్షన్ల పరిధిలోని రాజోలి, మానపాడు, శాంతినగర్, కలుకుంట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారాయుడు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. 11కేవీ ఫీడర్లలో మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 28న అయిజ ఎంపీపీ ఎన్నిక

అయిజ, ఫిబ్రవరి 21 : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న అయిజ మండల పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక ఈ నెల 28న నిర్వహించనున్నట్లు కలెక్టర్ బీఎం సంతోష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఎన్నిక నిర్వహణకు ప్రభుత్వ గజిటెడ్ అధికారి, జిల్లా కో ఆపరేటీవ్ అధికారి ప్రసాదరావును నియమించినట్లు పేర్కొన్నారు. 28న ఉదయం 11 గంటలకు మండలంలోని ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించి అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అయిజ ఎంపీపీ తిరుమల్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల వేళ పదవికి రాజీనామా చేయడంతో నాటి నుంచి వైస్ ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతున్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

గట్టు, ఫిబ్రవరి 21 : మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని ప్రోగ్రాం అధికారి రాజు కోరారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన అంగన్‌వాడీ టీచర్లలకు సూచనలు చేశారు. పోలియో మహ్మమారిని పూర్తిగా నిరోధించడానికి అంగన్‌వాడీలు ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందును వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజశేఖర్, సీహెచ్‌వో హుస్సేన్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్‌వైజర్లు మక్సూద్, స్వర్ణలత పాల్గొన్నారు.

## కళాశాల వార్షికోత్సవం

మల్దకల్, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కళాశాల వార్షికోత్సవం, అలాగే సెకండియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రిన్సిపాల్ రమేశ్ లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వంద శాతంతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయులు, నర్సింహులు, భాగ్యలక్ష్మి, దేవసేనారెడ్డి, జయరాములు, శ్రీనాథ్, ప్రకాశ్‌శెట్టి, ఇఫ్తెకర్, శ్రీనాథ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిందితుడికి జైలు శిక్ష

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 21 : రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ బుధవారం రెండో అదనపు జడ్జి జానకి తీర్పునిచ్చారు. ఎస్పీ కథనం ప్రకారం చిన్నంబావి మండలం వెలగొండ గ్రామంలో 2017 జూన్ 19న సాయంత్రం 4:30 గంటల సమయంలో బీచుపల్లి అనే వ్యక్తి తన ట్రాక్టర్ ఏపీ21 టీటీ 5990, ట్రాలీ నెంబర్ ఏపీ21 టీటీ 5981లో వీపనగండ్ల నుంచి కరెంట్ స్తంభాలను వేసుకొని వెలగొండ కు వస్తుండగా మార్గమధ్యలో అదుపుతప్పి ట్రాక్టర్ పల్టీకొట్టడంతో ట్రాలీలో ఉన్న కూలీలు చిన్నరాము లు, కడెం రాములు, బెక్కెం ఉస్సేన్ ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. బాధిత కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై తిరుపాజీ, సీఐ వెంకటేశ్వర్లు విచారణ చేసి ట్రాక్టర్ డ్రైవర్‌పై 22మంది సాక్షులతో చార్జ్‌షీట్ నమోదు చేసి రుజువు చేశారని తెలిపారు. నేరస్తుడిపై నేరం రుజువు కావడంతో ఏడా ది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. నేరస్తుడికి శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ స్వామి సహకరించారని, విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించారు.

## పోలీసుల అదుపులో మతిస్థిమితం లేని మహిళ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 21 : మతిస్థిమితం లేని మహిళ నదీఅగ్రహారం కాలనీలో సంచరిస్తుండగా కాలనీ ప్రజలు అనుమానంతో మహిళను పట్టుకొని స్తంభానికి కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మహిళను స్టేషన్‌కు తరలించి ఆరా తీశారు. మహిళకు మతిస్థిమితం సరిగా లేదని, మానసిక సమస్య ఉందని పోలీసులు పేర్కొన్నారు. కాగా మహిళతో కత్తులు, గ్లౌజ్‌లు ఉండడంతో ఆరా తీయగా రోడ్డుపై దొరికినట్లు మహిళ సమాధానం తెలిపినట్లు పోలీసులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీపనగండ్ల, ఫిబ్రవరి 21 : మండలంలోని తూంకుంట గ్రామ శివారులోని వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తాసీల్దార్ వరలక్ష్మి, ఎస్సై నందికర్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు తూంకుంట వాగుకు చేరుకొని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బంకల సుధాకర్, నల్లబోతుల రామకృష్ణకు చెందిన ట్రాక్టర్లను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పరీక్ష మెటీరియల్ అందజేత

గద్వాల, ఫిబ్రవరి 21: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రత్న సింహారెడ్డి మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో సుమారు 2,455 మంది పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. జీహెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు.